విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య
www.suryaa.news



ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
11-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 99

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## అగ్రస్థాయి స్టార్టప్స్‌లో

# గూగుల్ ఒకటి

### గూగుల్‌ది.. నేడు ప్రపంచస్థాయిలో అగ్రస్థానం

- సమిష్టి కృషికి ఇదో పెద్ద నిదర్శనం
- స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు వేల కోట్లు
- గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్




హైదరాబాద్‌లో ఉన్న అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మీరు యువకులు, శక్తివంతులు.. సాధారణంగా మీరు మీ కలలను సాకారం చేసుకోవాలనుకుంటారని పేర్కొన్నారు. బుధవారం టీ హబ్‌లో గూగుల్ స్టార్టప్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రూ.వేల కోట్లు కేటాయిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. మూడు దశాబ్దాల క్రితం స్టార్టప్‌గా ప్రస్థానం ప్రారంభించిన గూగుల్.. నేడు ప్రపంచస్థాయిలో నిలిచిందని చెప్పారు. ఆ సంస్థను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. టీహబ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం ప్రారంభించారు. హైదరాబాద్‌ను స్టార్టప్‌లకు కేంద్రంగా చేయనున్నట్లు రేవంత్ తెలిపారు.

2లో

## మీ డబ్బు..
# మీ హక్కు



2లో

## ఉస్మానియా యూనివర్సిటీకి
# మహర్దశ




### వెయ్యికోట్లు విడుదలకు సిఎం రేవంత్ అంగీకారం

### వెంటనే విడుదలకు విద్యాశాఖ ఉత్తర్వులు

- అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధికి కంకణం
- తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియాదే కీలకం
- ధైర్యంతో కాదు...గుండెనిండా ప్రేమతో ఇక్కడికి వచ్చా
- చదువు రాకున్నా..చదువు విలువ తెలిసినోడిని
- ఉస్మానియా సభలో సిఎం రేవంత్ భావోద్వేగ ప్రసంగం

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చానని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలకు ఉస్మానియానే కేంద్రమని అన్నారు. ఎన్నో ఉద్యమాలకు ఇది వేదికగా నిలిచిందన్నారు. ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి.



# వెండే బంగారం

బంగారంతో పోటీ పడుతున్న ధరలు

సామాన్యులకు చుక్కలు చూపుతున్న రేట్లు

7లో




## సాధారణ ఎన్నికలను మించి
# స్థానిక ఎన్నికల ప్రచారం

- హామీలను గుప్పిస్తూ...సొంత ఎజెండాలతో కరపత్రాలు
- తొలవిడతలో రాత్రివేళ్లలోనూ ఓట్లు అభ్యర్థన

**ఆదిలాబాద్, ప్రభాత సూర్య :** గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపిస్తున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో గెలిచేందుకు అభ్యర్థులు పోటాపోటీగా ప్రయత్నాలు చేస్తున్నారు.

## ఫ్రస్టేషన్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం

అన్ని ఆరోపణలకు ఆధారాలతో సమాధానమిస్తా..

మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత



2లో

## గ్లోబల్ సమిట్‌తో ఊహించని
# విధంగా పెట్టుబడులు

- పేరెన్నిక గన్న కంపెనీలతో పలు ఒప్పందాలు
- ముందస్తు కార్యక్రమాలతోనే రాహుల్, ఖర్గేలు రాలేదు
- త్వరలోనే పార్టీ పదవుల భర్తీని పూర్తి చేస్తాం
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,ప్రభాత సూర్య :** గ్లోబల్ సమ్మిట్‌తో ఊహించని స్థాయిలో తెలంగాణకు పెట్టుబడులు వచ్చాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు. పేరుగాంచిన కంపెనీలతోనే తమ ప్రభుత్వానికి ఒప్పందాలు జరిగాయని వివరించారు. ముందు కొన్ని కార్యక్రమాలు ఫిక్స్ కావడంతో ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే ,రాహుల్ గాంధీ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు

## సంగారెడ్డి జిల్లా బీరంగూడలో
# దారుణం

- కూతురు ప్రేమపై విషం చిమ్మిన తల్లిదండ్రులు
- యువకుడిని పిలిపించి దారుణంగా హత్య

2లో

## ఆర్టీసికి 65 కొత్త
# ఎలక్ట్రిక్ బస్సులు

- కాలుష్య నివారణ లక్ష్యంగా కృషి
- బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను గణనీయంగా పెంచుతూ, ఆర్టీసీని కాలుష్య రహిత ప్రజా







## సాధారణ ఎన్నికలను మించి
# స్థానిక ఎన్నికల ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారంతో తొలివిడత ఎన్నికల ప్రచారం ముగిసింది. గురువారం ఉదయం తొలివిడత ఎన్నికల పోలింగ్ పక్రియ ప్రారంభంకానుంది. తొలి విడత కింద 6 మండలాల పరిధిలో 166 గ్రామ పంచాయతీలు, 1390 వార్డు మెంబర్ స్థానాలకు గురువారం ఎన్నికలు జరగనున్నాయి. దీంతో అభ్యర్థులు ఓటర్ల మద్దతు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. సొంతంగా మేనిఫెస్టోలను రూపొందిస్తూ.. ప్రచారం చేపట్టడం విశేషం. ఒప్పంద పత్రాలు, బాండ్ పేపర్లను రాసి ఇస్తున్న వైనం గతంలో ఎప్పుడూ లేదు. వివిధ రకాల ప్రలోభాలతో ఓటర్లకు ఎర వేస్తున్నారు. ప్రశాంతంగా ముగిసిన తొలివిడత ఎన్నికల ప్రచారం ముగియడంతో రాత్రి వేళల్లో నేరుగా కలుసుకుని ఓటును అభ్యర్థించారు. పంచాయతీ ఎన్నికల్లో ఓట్లను రాబట్టేందుకు అభ్యర్థులు దేనికైనా తగ్గేదే లేదంటున్నారు. అప్పులు చేసి మరీ ఎన్నికల్లో నెగ్గేందుకు సిద్ధమవుతున్నారు. తొలివిడత ఎన్నికలు జరగే గ్రామాల్లో అభ్యర్థులు చివరి ప్రయత్నాలు చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న అభ్యర్థులు ప్రధాన పార్టీల మద్దతుతో గెలిచేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. మద్దతు ఇచ్చి గెలిపిస్తే ఊరిని బాగు చేస్తామని హామీలు గుప్పిస్తున్నారు. అయితే గత పక్షం రోజులుగా సాగిన మొదటి విడత ఎన్నికల ప్రచారం మంగళవారంతో ప్రశాంతంగా ముగిసింది. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ముఖ్యంగా మురుగునీటి కాలువల నిర్మాణం, సీసీ రోడ్లు, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం, అసంపూర్తిగా ఉన్న ఆలయాలు, కుల సంఘ భవనాల నిర్మాణం పనులపై హామీలు ఇస్తున్నారు. అలాగే తమను గెలిపిస్తే గ్రామాల్లో చేపట్టే పనులకు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో జోరుగా వైరల్ చేస్తూ ప్రచారం చేసుకుంటున్నారు.

## గ్లోబల్ సమిట్‌తో ఊహించని విధంగా పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

రాలేకపోయారని తెలిపారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ చిట్‌చాట్ చేశారు. తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము తమకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. శ్వేతపత్రం అంటే బీఆర్ఎస్‌కు భయమని ఎద్దేవా చేశారు మహేశ్ కుమార్ గౌడ్. ఫ్యూచర్ సిటీ భవిష్యత్‌లో గొప్పగా ఉంటుందని తెలిపారు. త్వరలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్‌లు భర్తీ చేస్తామని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. టీపీసీసీ నియామకం జరిగిన రోజే డీసీసీలతో మినహా అన్ని పోస్టులు రద్దు అవుతాయని తెలిపారు. ఈనెల చివరి నాటికి కార్పొరేషన్ చైర్మన్‌లు, డైరెక్టర్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పుకొచ్చారు. లంబాడాలకు నాలుగు జిల్లాలకు అధ్యక్షులను నియమించామని తెలిపారు. ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్ చూడలేక మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. లావాదేవీలలో భాగంగానే కవిత - బీఆర్ఎస్ నేతల మధ్య విమర్శలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కవిత కారణంగా బీఆర్ఎస్ కబ్జాలు అన్ని బయటకు వస్తున్నాయని విమర్శించారు. కవిత ఆరోపణలపై విచారణ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తాను టీపీసీసీగా చాలా సంతృప్తిగా ఉన్నానని స్పష్టం చేశారు. ఆర్గనైజేషన్ అంటే తనకు ఇష్టమని చెప్పుకొచ్చారు. మీడియాలోనే తనకు డిప్యూటీ సీఎం పదవి ఇస్తున్నారని చెబుతున్నారని.. అప్పుడే మంత్రి పదవి ఇస్తున్నారంటూ కూడా ఊహాగానాలు వస్తున్నాయని తెలిపారు. లోక్‌సభలో ప్రియాంక గాంధీ చాలా బాగా మాట్లాడారని ప్రశంసించారు మహేశ్ కుమార్ గౌడ్. పశ్చిమ బెంగాల్ ఎలక్షన్ కోసం వందేమాతరాన్ని బీజేపీ తెరపైకి తెచ్చిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జవాహర్ లాల్ నెహ్రూను విమర్శిస్తూ జీవితంలో అతిపెద్ద పొరపాటు చేశారని మండిపడ్డారు. నెహ్రూ వల్లే దేశం వెనకబడిందని బీజేపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లాలంటే బయపడ్డారని ఎద్దేవా చేశారు. 1965లో ఇందిరాగాంధీ ఆర్ట్స్ కాలేజీకి వచ్చారని... 60 సంవత్సరాల తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ఆర్ట్స్ కాలేజీకి వెళ్లడం చరిత్రగా నిలిచిందని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## మీ డబ్బు.. మీ హక్కు

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య :** అన్ క్లెయిమ్డ్ ఆస్తు విషయంలో ఆర్‌బిఐ ఇటీవలే మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో ప్రజల్లో కొంత చైతన్యం వచ్చింది. ఇప్పుడు ప్రధాని మోడీ కూడా తనవంతుగా ప్రచారం మొదలు పెట్టారు. ఇది ప్రజలకు మేలు చేస్తుందన్న భావనలో ఆయన ప్రకటన చేశారు. క్లెయిమ్ చేయని ఆస్తుల గురించి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 'లింక్డిన్' ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. మరిచిపోయిన, క్లెయిమ్ చేయని నగదును దక్కించుకునేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు అందుకోసం 'మీ డబ్బు.. మీ హక్కు' మూమెంట్‌లో పాల్గొనాలని సూచించారు. భారతీయ బ్యాంకుల్లో రూ.78 వేల కోట్లు, ఇన్సూరెన్స్ కంపెనీల్లో రూ.14 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో రూ.3వేల కోట్లు, డివిడెండ్లు రూ.9వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని చెప్పారు. ఇటువంటి ఆస్తుల గురించి తెలుసుకునేందుకు సంబంధిత వెబ్‌సైట్లను ఆయన పంచుకున్నారు. ప్రతి పౌరుడు తనకు చెందిన సొమ్మును తిరిగి పొందేందుకే ఈ మూమెంట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. మర్చిపోయిన ఆస్తులను కొత్త అవకాశంగా మార్చుకోండి. ఈ మూమెంట్‌లో భాగం కండి. ఈ ఆస్తుల వివరాలు ప్రజలను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ.. ఇవన్నీ ఎన్నో కుటుంబాలు కష్టపడి కూడబెట్టిన పొదుపు, పెట్టుబడులను సూచిస్తున్నాయని ప్రధాని తన పోస్టులో రాసుకొచ్చారు. ఇప్పటికే రూ.2వేల కోట్ల విలువైన ఆర్థిక ఆస్తులను ఈ ఏడాది అక్టోబరు, నవంబరుల్లో అర్హులైన హక్కుదార్లకు అందించామని చెప్పారు. అనేక కారణాల వల్ల క్లెయిమ్ చేసుకోకుండా ఉన్న బ్యాంకు డిపాజిట్లు, బీమా, డివిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, పింఛన్ లాంటి ఆర్థిక ఆస్తులను సంబంధిత హక్కుదారులకు, చట్టబద్ధ వారసులకు అందించాలన్న లక్ష్యంతో 'యువర్ మనీ, యువర్ రైట్' కార్యక్రమాన్ని అక్టోబరు 4న దేశవ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులోభాగంగా ప్రజాప్రతినిధులు, జిల్లా పాలనా అధికారులు, ఆర్థిక సేవల అధికారులతో అక్టోబరు నుంచి డిసెంబరు 5 వరకు 477 జిల్లాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి.. ప్రజలకు అవగాహన కల్పించినట్లు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ ఇప్పటికే వెల్లడించారు. ఆర్థిక సంస్థల్లో ఉండిపోయిన తమ ఆర్థిక ఆస్తులను పొందేందుకు అనుసరించాల్సిన విధివిధానాలను తెలిపి, సందేహాలను పరిష్కరించడంతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించే విషయాలను ప్రధాన ప్రాంతీయభాషల్లోనే అందించామని వెల్లడించారు. తక్కువ సమయం నిడివితో వీడియో సందేశాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించామని మంత్రి తెలిపారు. ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్ఆర్‌డీఏ, ఐఈపీఎఫ్ఏ లాంటి ఆర్థిక రంగ నియంత్రణ సంస్థలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయని వివరించారు. ప్రజలు తమ అన్÷-లకెయిమ్డ్ ఆర్థిక ఆస్తులను కనుగొనడంలో ఆర్‌బీఐ 'ఉద్గమ్', ఐఆర్‌డీఏఐ 'బీమా భరోసా', సెబీ 'మిత్రా' సమర్థంగా ఉపయోగపడుతు న్నాయని మంత్రి తెలిపారు.

# ఉస్మానియా యూనివర్సిటీకి మహర్దశ



(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చానని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలకు ఉస్మానియానే కేంద్రమని అన్నారు. ఎన్నో ఉద్యమాలకు ఇది వేదికగా నిలిచిందన్నారు. ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి. నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది. సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు. ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఉద్యమాన్ని ఉస్మానియా నుంచే విద్యార్థులు ప్రారంభించారు. గతంలో ఈ వేదిక నుంచే స్వరాష్ట్ర ఆకాంక్షను విద్యార్థులు బలంగా వినిపించారు. పోరాడి సాధించిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయా.. లేదా.. అని ఇక్కడే తెలుసుకోవాలని అనుకున్నానని అన్నారు. బుధవారం ఉస్మానియా వర్సిటీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓయూకు రూ.1000 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. ఈ నిధులను విద్యార్థులకు అంకితం చేశారు. అలాగే, ఓయూ అభివృద్ధికి రూ.45 లక్షల చెక్కు పూర్వ విద్యార్థులు అందజేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా ఉస్మానియా యూనివర్సిటీ వినిపించిందని తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించడానికి ఓయూకు వచ్చానని వివరించారు. గతంలో ముఖ్యమంత్రులను అడ్డుకున్న చరిత్ర ఉందని ప్రస్తావించారు. మీరు ఎందుకు ఓయూకు వెళ్లే ధైర్యం చేస్తున్నారని కొంతమంది తనతో అన్నారని గుర్తుచేశారు. మీరిచ్చే సూచనలు, మేధావులు ఇచ్చే సలహాలతో ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. విద్యార్థులకు తమ ప్రభుత్వం అండగా ఉండాలనే ఓ ఆలోచనతో ఇక్కడకు వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ధైర్యంతో కాదని.. విద్యార్థుల గుండెల నిండా ఉన్న అభిమానంతో ఆర్ట్స్ కాలేజీ వద్దకు వచ్చానని వ్యాఖ్యానించారు. తమ ప్రసంగాలు చదువుకొని కాదని.. తన మనసులో ఉన్నది చెప్పాలని ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. పురాతన యూనివర్సిటీలో ఉస్మానియా ఒకటని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీకి గొప్ప చరిత్ర ఉందని అభివర్ణించారు. ఇక్కడకు రావాలంటే ధైర్యం కాదని.. అభిమానం కావాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చదువు లేకున్నా ఆధిపత్యాన్ని సహించరని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఒక చైతన్యం, పౌరుషం ఉంది. ఎందరో ఓయూ విద్యార్థులు రాష్ట్రం కోసం ఆయుధాలతో అడవిబాట పట్టారు. గద్దర్, జార్జిరెడ్డి, పీవీ నరసింహారావు వంటి ఎంతోమంది ప్రముఖులను ఈ యూనివర్సిటీ ఇచ్చింది. బడికి వెళ్లని ఓ పేదింటి బిడ్డ అందెశ్రీ.. జయజయహే తెలంగాణ నినాదాన్ని అందించారు. సమాజానికి ఏ సమస్య వచ్చినా ఈ యూనివర్సిటీ విద్యార్థులు కదం తొక్కారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఎవరి ఆస్తిలో వాటా అడగలేదు.. కేవలం స్వేచ్ఛ, సమాన అవకాశాలు మాత్రమే అడిగారు. మీరు ఎదిగేందుకు ఈ ప్రభుత్వం స్వేచ్ఛను ఇస్తుంది. ప్రపంచానికే మీరు దిక్సూచిగా మారాలి.

# సిఎం సహాయనిధి పంపిణీలో కొత్త రికార్డు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణలో ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండేళ్లలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎప్పుడూ లేని స్థాయిలో వైద్య సహాయం అందింది. 2023 డిసెంబర్ 7 నుంచి 2025 డిసెంబర్ 6 వరకు మొత్తం 3,76,373 మంది లబ్దిదారులకు రూ.1,685.79 కోట్ల సహాయం అందజేశారు. గతంలో 2014 నుంచి 2024 వరకు సంవత్సరానికి సగటున రూ.450 కోట్లు మాత్రమే సహాయ నిధి ద్వారా పంపిణీ కాగా, ప్రస్తుత ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో సగటున సంవత్సరానికి రూ.850 కోట్ల మేర నిధులు వెచ్చించడం గమనార్హం. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలకు రెండు విధాలుగా వైద్య సహాయం అందుతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం ముందుగానే ఖర్చు భరించే లెటర్ ఆఫ్ క్రెడిట్ విధానం ద్వారా 27,421 మంది లబ్దిదారులకు రూ.533.69 కోట్ల సహాయం అందింది. నిమ్స్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి, ప్రభుత్వ ఈఎన్‌టీ ఆసుపత్రి వంటి వైద్య కేంద్రాల్లో ఈ సహాయం నేరుగా చికిత్స ఖర్చులకు ఉపయోగపడింది. మరోవైపు ప్రైవేటు లేదా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారు ఖర్చులు చెల్లించిన అనంతరం తిరిగి పొందే రీయింబర్స్‌మెంట్ విధానం ద్వారా 3,48,952 మందికి రూ.1,152.10 కోట్లు అందజేశారు. ప్రజలు ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన వైద్యం పొందేలా ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా నిమ్స్‌లో ఎక్కువగా లెటర్ ఆఫ్ క్రెడిట్ కేసులు మంజూరవడం ద్వారా పేదలకు అత్యాధునిక చికిత్స అందుబాటులోకి వచ్చింది. ఈ మొత్తం పక్రియలో దళారీల పాత్ర లేకుండా దరఖాస్తులను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో స్వీకరిస్తున్నారు. ఆధార్ ధృవీకరణ తర్వాత లబ్దిదారుడి పేరు, బ్యాంక్ ఖాతా వివరాలతో చెక్కులు జారీ చేస్తుండటంతో పారదర్శకత మరింత పెరిగింది. తెలంగాణ రాష్ట్ర నివాసితులు, సాధారణంగా సంవత్సరానికి రూ.1.60 లక్షల లోపు కుటుంబ ఆదాయం ఉన్నవారు ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్హులు. ప్రజాప్రతినిధుల సిఫారసుతో అధికారిక అఓఖీఈ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఆరోగ్యశ్రీ పథకానికి అదనంగా పనిచేస్తున్న ఈ సహాయ నిధి, అనారోగ్యం కారణంగా ఆర్థికంగా కుంగిపోయే కుటుంబాలకు పెద్ద భరోసాగా మారింది.

## సంగారెడ్డి జిల్లా బీరంగూడలో దారుణం

**సంగారెడ్డి ,ప్రభాత సూర్య :** సంగారెడ్డి జిల్లా బీరంగూడలో దారుణం జరిగింది. కూతురును ప్రేమించాడని తెలిసి.. పెళ్లి గురించి మాట్లాడదామని అతడిని ఇంటికి పిలిపించి అమ్మాయి తల్లిదండ్రులు అతనిడిని దారుణంగా హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఇంజనీరింగ్ స్టూడెంట్ జ్యోతి శ్రావణ్ సాయిని హత్య చేసిన ఘటన అమీన్‌పూర్ పరిధిలోని లక్ష్మీనగర్‌లో వెలుగులోకి వచ్చింది. జ్యోతి శ్రావణ్ సాయి(20), బీరంగూడ ఇసుకబావికి చెందిన శ్రీజ (19) గత కొన్నేళ్లుగా ప్రేమలో ఉండడంతో అమ్మాయి తల్లిదండ్రులు తమ కూతురిని ప్రేమించొద్దని పలుమార్లు సాయిని హెచ్చరించారు. అయినప్పటికీ శ్రావణ్ సాయి, శ్రీజ తమ ప్రేమను కొనసాగించారు. ఈ విషయం శ్రీజ తల్లిదండ్రులకు తెలిసింది. సాయిపై పగ పెంచుకున్న శ్రీజ కుటుంబం ఇద్దరికీ మ్యారేజీ చేస్తామని, మాట్లాడుకుందామని అతనిని ఇంటికి పిలిపించారు. ఇంటికి పిలిచి ఒక్కసారిగా సాయిపై దాడి చేశారు. విచక్షణా రహితంగా అతనిని కొట్టడంతో శ్రావణ్ సాయికి తీవ్ర గాయాలయ్యాయి. అక్కడి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఇంట్లోకి లాక్కెళ్లి మరీ దాడి చేశారు. దెబ్బలకు తాళలేక విలవిలలాడిపోయిన శ్రావణ్ సాయి ప్రాణాలు కోల్పోయాడు. జ్యోతి శ్రావణ్ సాయి మైసమ్మ గూడలోబి సెయింట్ పీటర్ కాలేజీలో బీటెక్ సీఎస్‌ఈ సెకండియర్ చదువుతున్నాడు. కుత్బుల్లాపూర్‌లో రూం తీసుకుని జ్యోతి శ్రావణ్ సాయి ఉంటున్నాడు. అతని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్ చెరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అమీన్ పూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వీరిద్దరూ పదో తరగతి వరకూ కలిసి చదువుకోవడంతో సాన్నిహిత్యం ఏర్పడి.. ప్రేమకు దారితీసినట్టు తెలుస్తోంది. ఈ విషయం తెలిసి ఇరువురినీ పలుమార్లు హెచ్చరించారు శ్రీజ తల్లిదండ్రులు. అయినా వినిపించుకోకపోవడంతో ఆగ్రహించిన యువతి తల్లిదండ్రులు.. హతమార్చారు. ఈ ఘటనపై అమీన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఆర్టీసికి 65 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను గణనీయంగా పెంచుతూ, ఆర్టీసీని కాలుష్య రహిత ప్రజా రవాణా వ్యవస్థగా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాణిగంజ్ ఆర్టీసీ డిపోలో 65 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన సందర్భంగా మంత్రి ఈ వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్టీసీలో 810 ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు పెడుతున్నాయి. ఇందులో జంట నగరాల పరిధిలో 300కు పైగా బస్సులు తిరుగుతున్నాయి. జనవరి చివరి నాటికి మరో 175 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. అత్యాధునిక 'పీఎం ఈ-డ్రైవ్' పథకం కింద అతి త్వరలో ఏకంగా 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పక్రియ దశలవారీగా ఒకటి లేదా రెండు సంవత్సరాలలో పూర్తవుతుందని మంత్రి తెలిపారు. ఆర్టీసీ రవాణా వ్యవస్థను ఈవీ బస్సుల ద్వారా ముందుకు తీసుకువెళ్లి, హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఆర్టీసీ సేవలను విస్తరించడంలో భాగంగా త్వరలో 373 కొత్త ప్రాంతాలకు బస్ కనెక్టివిటీని అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటి

(మొదటి పేజీ తరువాయి)

స్టార్టప్‌లు యూనికార్న్ స్థాయికి ఎదిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకుని కృషి చేయాలని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సీఎం సూచించారు. ఉన్నత ఆశయాలతో 1998లో ఇద్దరు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ మిత్రులు ఇద్దరు కలిసి కాలిఫోర్నియాలో ఒక గ్యారేజీలో ఓ స్టార్టప్‌ను ప్రారంభించారని తెలిపారు. అదే నేటి ప్రఖ్యాత గూగుల్ కంపెనీగా అవతరించిందని గుర్తుచేశారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధిని ఆకాంక్షించి ప్రపంచానికి తెలంగాణ బ్రాండ్‌ను పరిచయం చేయాలని గత రెండు రోజులు, మనం తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించామని వివరించారు. జాతీయ అంతర్జాతీయ కార్పొరేట్ల సమక్షంలో తెలంగాణ భవిష్యత్ కోసం మన విజన్‌ను ఆవిష్కరించామని పేర్కొన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గత 20 ఏళ్ల క్రితం ప్రారంభించిన అనేక స్టార్టప్స్ నేడు బిలియన్ల డాలర్ల కంపెనీలుగా ఎదిగాయని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి. 'గూగుల్, ఆపిల్, అమెజాన్, టెస్లా, ఫేస్‌బుక్ ఇలాంటి గొప్ప ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. గత 25 సంవత్సరాల్లో




సాఫ్ట్‌వేర్ సర్వీసెస్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్‌లో చాలా స్టార్టప్స్ పెద్ద కంపెనీలుగా ఎదిగాయి. తెలంగాణ రైజింగ్ విజన్ స్టార్టప్స్ కోసం మీ ప్రణాళికలు ఏంటని అడిగితే... స్టార్టప్స్‌ని ఫుట్‌బాల్ ఆటతో పోలుస్తాం. నేను ఆ ఆట ఆడతాను. ఫుట్‌బాల్‌లో సమష్టి కృషి అవసరం. పట్టుదలతో సాధన చేయాలి. ఇది టీమ్ వర్క్. కానీ చివరకు గెలుపు చాలా ముఖ్యం. స్టార్టప్స్ కూడా అదే విధంగా ఉండాలి. ఈ రోజు నుంచి హైదరాబాద్ ప్రోడక్ట్ బేస్డ్ స్టార్టప్స్, ఇన్నోవేటీవ్ స్టార్టప్స్, ఐపీ ఇంటెన్సీవ్ స్టార్టప్స్ వీటి పైనే దృష్టి పెట్టాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. 'హైదరాబాద్ కేవలం స్టార్టప్స్ హబ్‌గా ఎదగడమే కాదు. ఆ కంపెనీలు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం. కనీసం 1 బిలియన్ డాలర్ల విలువ కలిగిన కంపెనీలుగా ఎదగాలి. 2034 నాటికి వాటిల్లో కనీసం 10 సూపర్ యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలి. అందుకోసం రాష్ట్రంలో ఒక మంచి ఎకోసిస్టమ్‌ను సృష్టించాలనుకుంటున్నాం. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ మీకు అవసరమైన సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాయి.

స్టార్టప్‌ల కోసం మా ప్రభుత్వం రూ. 1000 కోట్లతో స్టార్టప్స్ ఫండ్ ఏర్పాటు చేస్తుంది. ఆ ఫండ్స్‌ను వినియోగించుకోండి. తద్వారా స్టార్టప్‌లు గూగుల్ స్థాయిలో లేదా 1 బిలియన్ డాలర్ల కంపెనీగా ఎదగాలని కోరుకుంటున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో తొలిసారిగా హైదరాబాద్‌లో గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ఏర్పాటుచేయడం సంతోషంగా ఉందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇప్పటికే ఎన్నో జీసీసీలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయని.. స్టార్టప్‌లు సైతం ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని ముందుకువెళ్లాలని సూచించారు.





# మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కమటం శ్రీలత

## నియామక పత్రాన్ని అందించిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి పద్మ

**కూకట్ పల్లి, డిసెంబర్ 10 (ప్రభాత సూర్య) :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు ఉపాధ్యక్షురాలుగా కమటం శ్రీలత నియామకమైంది. ఈ నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహిళా అధ్యక్షురాలు బండి పద్మ హబ్సిగూడలోని వారి కార్యాలయంలో కమటం శ్రీలతకు నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన కమటం శ్రీలత మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు తనవంతు కృషి చేస్తూ మహిళల అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. మహిళలను అన్ని రంగాలలో, ఆర్థికంగా ఎదిగేందుకు సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. ఈ నూతన కార్యవర్గంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలుగా భూమ గారి శివరంజని, మేడ్చల్ జిల్లా సెక్రటరీగా కొట్టే అరుణ, జిల్లా కార్యవర్గ సభ్యురాలుగా గాజుపాటి ఆండాలు, శేరిలింగంపల్లి కన్వీనర్ గా శీలం మమత, డివిజన్ అధ్యక్షురాలుగా తేలు సునీత లు నియామకమయ్యారు. మా అందరికీ ఈ పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర మున్నూరుకాపు మహిళా అధ్యక్షురాలు బండి పద్మ కి ధన్యవాదములు తెలిపారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి :కలెక్టర్ పి. ప్రావీణ్య





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 10 :** గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం సందర్శించారు.హత్నూర మండలం కేంద్రం లో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, సంగారెడ్డి మండల పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేసారు. పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు,గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని చెప్పారు. చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పోలింగ్ అధికారులు పరిశీలించు కోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులకు ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్ఓలకు సూచించారు.కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## సర్పంచ్ గా గెలిపిస్తే సువర్ణాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

### బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి అమరబోయిన వీరబాబు

**ఖమ్మం ( సూర్య ప్రతినిధి ):** సర్పంచ్ గా అవకాశం ఇస్తే సువర్ణాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం సువర్ణాపురం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అమరబోయిన వీరబాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఆయన దూసుకుపోతున్నారు. తనకు కేటాయించిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో గ్రంథాలయము కమ్యూనిటీ హాల్ నిర్మిస్తానని రైతులకు ఉపయోగపడే రోడ్లన్నీ సిమెంటు తారు రోడ్లుగా మార్చేందుకు కృషి చేస్తానని గ్రామ ప్రజలకు మినరల్ వాటర్ అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తోట ధర్మ తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల నేపథ్యంలో విస్తృతంగా తనిఖీలు

**పెబ్బేరు డిసెంబర్ 10 ప్రభాత సూర్య:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం క్రాస్ రోడ్ లో డిప్యూటీ తాసిల్దార్ శివకుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ నిబంధన ప్రకారం? 50,000 కంటే ఎవరు కూడా ఎక్కువ, తీసుకెళ్లరాదని, విలువైన బంగారు వస్తువులు, ఓటర్లను ప్రభావితం చేసే ఇతర వస్తువులను తీసుకొని ప్రయాణం చేయరాదని, ఎలక్షన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృంద నాయకులు శివకుమార్ పోలీసులు. రెవెన్యూ .సిబ్బంది పాల్గొన్నారు.



## ఓటింగ్ కోసం 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 10 :** జిల్లాలో ఈ నెల 11, 14, 17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు ఓటరు గుర్తింపు కార్డు లేని పక్షంలో ఇతర 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక గుర్తింపు కార్డును తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి . ప్రావీణ్య సూచించారు.ఆధార్ కార్డు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్,కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్ ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు,ఇండియన్ పాస్పోర్ట్,ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు, దివ్యాంగుల గుర్తింపు కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం,రేషన్ కార్డు, ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం,ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్, ఆర్.జి.ఐ.ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్ స్మార్ట్ కార్డు, ఎంపీలకు జారీ చేయబడిన గుర్తింపు కార్డు ఓటర్లు పై వాటిలో ఏదైనా ఒక గుర్తింపు కార్డును చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కలెక్టర్ కోరారు.

## ప్రజల మాట వినడం నా మొదటి అడుగు ప్రజల జీవితాలు మెరుగుపరచడం నా చివరి లక్ష్యం

### ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారంతో లక్ష్మీదేవిగూడెం ను అభివృద్ధి చేస్తాను



**వేములపల్లి : ప్రభాత సూర్య డిసెంబర్ 10:** మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని కాంగ్రెస్ పార్టీ బల పరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎలికట్టి భరత్ తెలిపారు ఈ సందర్భంగా బుధవారం లక్ష్మీదేవి గూడెం గ్రామపంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు 14 వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రజలు ఉంగరం గుర్తుపై ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా పార్టీ క్యాడర్ ను కాపాడుకుంటూ గ్రామపంచాయతీకి సేవా కార్యక్రమలు చేసినట్లు తెలిపారు. లక్ష్మీదేవి గూడెం గ్రామపంచాయతీ ప్రజలు సర్పంచ్ గా తనను ఆశీర్వదిస్తే గ్రామంలో వీధి దీపాలు త్రాగునీరు పారిశుద్ధం డ్రైనేజీ, కుక్కల బెడద కోతుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో వీధి దీపాలు, తాగునీరు పారిశుద్ధం డ్రైనేజీ తదితర సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానన్నారు. అలాగే రైతులు వ్యవసాయ భూముల వద్దకు వెళ్లేందుకు డొంక రోడ్లు మెరుగుపరుస్తానని తెలిపారు. కొన్ని శతాబ్దాలుగా నోచుకోని లక్ష్మీదేవి గూడెం గ్రామం నుంచి చలిచీమలం పాలెం వెళ్లే దారి సీసీ రోడ్డు వేయిస్తానని తెలిపారు. లక్ష్మీదేవి గూడెం గ్రామ పంచాయితీ ప్రజలందరూ నిండు మనసుతో తనను ఆశీర్వదించి.. ఈనెల 14వ తేదీన జరిగే ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచిగా గెలిపించి ప్రజాసేవ చేసే అవకాశం ఇవ్వాలని ఎలికట్టి భరత్ అన్నారు.

## పుట్ బాల్ గుర్తుకు... ఓటు వేసి .....

### మడికొండ శ్రీనివాసరావును ఆశీర్వదించి కడవేర్గు గ్రామాన్ని అభివృద్ధి బాటలు వేద్దాం

### ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , జిల్లా ప్రచార కార్యదర్శి కొన్నే ఉపేందర్



**సిద్దిపేట, డిసెంబర్ 10( ప్రభాత సూర్య ):** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కడవేర్గు గ్రామ సర్పంచ్ అభ్యర్థి మడికొండ శ్రీనివాసరావును (పుట్ బాల్ గుర్తు) అత్యధిక మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి నాంది పలకాలని గ్రామ ప్రజలను గోపి రజక కోరారు. బుధవారం ప్రచారంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా ప్రచార కార్యదర్శి కొన్నే ఉపేందర్ పాల్గొని కడవేర్గు గ్రామ ప్రజలను ఉద్దేశించి గోపి రజక ప్రసంగిస్తూ మడికొండ శ్రీనివాసరావు గెలిస్తే గ్రామ ప్రజల భాగస్వామ్యంతో సీసీ రోడ్లు, సీసీ కెమెరాలు , దుర్గాదేవి దేవాలయంను మొదటి 6 నెలల్లో పూర్తి చేసి పండుగ నిర్వాహణ,గ్రామ మౌలిక సదుపాయాలు,వ్యవసాయం, సాగునీరు , వాటర్ ప్లాంట్ ఏర్పాటు, హెల్త్ క్యాంపులు, పాఠశాలలో మౌలిక సదుపాయాలు,విద్యా,ఉపాధి అవకాశాలకు కృషి చేస్తారని వారన్నారు. ప్రభుత్వ నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి ఇస్తానని, అర్హులైన వారికి పింఛన్లు,తెల్ల రేషన్ కార్డులు ఏర్పాటు చేస్తానని,యువతకు క్రీడా మైదానం ఏర్పాటు చేసి క్రీడల్లో పాల్గొనేలా యువతులను ప్రోత్సాహించేలా పాటుపడతారని వారన్నారు.



## హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థుల భద్రతపై పోలీసుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం

### విద్యార్థుల రాకపోకలను తల్లిదండ్రులకు తెలపండి

### సింగనమల ఎస్సై విజయ్ కుమార్

**అనంతపురం, డిసెంబర్ 10( ప్రభాత సూర్య):** అనంతపురం సింగనమల మండలం లోలూరు పరిధిలో జాతీయ రహదారి వద్ద ఉన్న ప్రముఖ ఇంగ్లీష్ మీడియం పాఠశాల అయిన 'హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్' లో బుధవారం బోధనేతర సిబ్బందికి సింగనమల సిఐ కౌలుట్లయ్య ఆదేశాలతో ఎస్సై విజయ్ కుమార్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు హాస్టల్ కు వచ్చేటప్పుడు మరియు హాస్టల్ నుంచి వెళ్లేటప్పుడు కచ్చితంగా తల్లిదండ్రులకు తెలియపరచి పంపించాలని ఈ సందర్భంగా బోధ నేతర సిబ్బందికి, హాస్టల్ సిబ్బందికి, రిసెప్షనిస్టులకు, వార్డెన్ కు, పాఠశాల యాజమాన్యానికి ఎస్.ఐ విజయ్ కుమార్ సూచించారు. విద్యార్థులు ఎక్కువ సమయం పాఠశాలలోనే గడుపుతారని, విద్యార్థుల సమస్యలను పాఠశాల సిబ్బంది, యాజమాన్యం తెలుసుకుని తల్లిదండ్రులకు తెలియజేయాలని ఎస్సై సూచించారు. కార్యక్రమంలో జి.ఎం రామసుబ్బారెడ్డి, సీ.ఈ.వో ప్రతాప్ రెడ్డి, ఏ.జీ.ఎం శంకర్ నారాయణ, పాఠశాల బోధినేతర సిబ్బంది, రిసెప్షనిస్టులు, కేర్ టేకర్లు పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమం అనంతరం పాఠశాల యాజమాన్యం భద్రతా సిబ్బందికి (సెక్యూరిటీ) కూడా ఇదే విషయంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు..

## బోదులబండలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కాసాని పుల్లయ్య జోరుగా ప్రచారం



**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో బీజేపీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కాసాని పుల్లయ్య గ్రామంలో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థిస్తున్నారు.తనకు సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామంలో స్వచ్ఛమైన తాగనీరు అందేలా కృషి చేస్తానని అన్ని రోడ్లు సిమెంటు రోడ్లుగా మారుస్తానని గ్రామాన్ని సస్యశ్యామలంగా ఉంచేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఈసారి స్థానికంగా ఉండే తనకు సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనగాని నరసింహారావు కన్నయ్య రాజేష్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నం సేవ ఫౌండేషన్ లో అన్నదానం చేసిన జిల్లా సంక్షేమాధికారిణి వేల్పుల విజేత



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లా సంక్షేమాధికారిణి వేల్పుల విజేత పుట్టినరోజు సందర్భంగా అన్నం సేవ ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు.మతి స్థిమితం లేని అనాథల మధ్య తన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. భవిష్యత్తు లో ఏదైనా అవసరం ఉన్నప్పుడు తప్పనిసరిగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాజ్యాతండ మాజీ సర్పంచ్ మూడ్ సురేష్ సేవాసమితి సమితి ఫౌండర్ అన్నం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ముందు 44 గంటల

# సైలెన్స్ పీరియడ్ అమలు

### ప్రచార కార్యక్రమాలపై నిషేధం.

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 10:** గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ దృష్ట్యా, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమావళి మేరకు సంబంధిత మండలాల్లో 'సైలెన్స్ పీరియడ్' అమల్లోకి వస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.

**మొదటి విడత:** గుమ్మడిదల, హత్నూర, కంది, కొండాపూర్, పటాన్చెరు, సదాశివపేట, సంగారెడ్డి మండలాల్లో డిసెంబర్ 09వ తేదీ సాయంత్రం 5:00 గంటల నుండి ప్రచార కార్యకలాపాలపై నిషేధం అమల్లో ఉందని తెలిపారు.


**రెండవ విడత:** ఆందోల్, చౌటకూర్, ఝరాసంగం, కొహిర్, మొగుడంపల్లి, మునిపల్లి, పుల్కల్, రాయికోడ్, వట్పల్లి, జహీరాబాద్ మండలాల్లో డిసెంబర్ 12వ తేదీ సాయంత్రం 5:00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు.

**మూడవ విడత :** కల్హేర్, కంగ్టి, మనూర్, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్, న్యాల్కల్ మండలాల్లో డిసెంబర్ 15వ తేదీ సాయంత్రం 5:00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలు నిషేధాజ్ఞలు ఉంటాయని తెలిపారు.ఆయా విడతలకు సంబంధించి 44 గంటల సైలెన్స్ పీరియడ్ అమలులో ఉంటుందని, ఈ సమయంలో ఎలాంటి బహిరంగ సమావేశాలు, ఎలక్ట్రానిక్ లేదా ఇతర మీడియా మాధ్యమాల ద్వారా ఎన్నికల ప్రచారం పూర్తిగా నిషేధించబడుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుతంగా సాగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని ఆమె కోరారు.

## సర్పంచిగా ధ్రువపత్రం అందుకున్న రిక్కల మహేందర్ రెడ్డి

### గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా...

### ఎల్లగిరి గ్రామ నూతన సర్పంచ్ రిక్కల మహేందర్ రెడ్డి



**చౌటుప్పల్.డిసెంబర్ 10. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండల్ పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలలో చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రిక్కల మహేందర్ రెడ్డి కి బుధవారం ఎన్నికైన ధ్రువపత్రాలను ఎన్నికల క్లస్టర్ అధికారి గిరిజర్ బాబు అందజేశారు. ఎల్లగిరి సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రిక్కల మహేందర్ రెడ్డిని పలువురు నాయకులు సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచి రిక్కల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... తమ నియామకానికి సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల, మున్సిపల్, గ్రామ నాయకులకు, ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభి లాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశా రు.ఎల్లగిరి గ్రామాభివృద్ధికి తన వంతు బాధ్యతగా కృషిచేసి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, పెద్దగోని రమేష్,బొబ్బిళ్ళ మురళి, కంది భూపాల్ రెడ్డి, సంద గళ్ళ సతీష్ గౌడ్,గోశిక వినయ్, బడుగు శ్రీనివాస్, గోశిక రవి, కాంశెట్టి చంద్రశేఖర్, ఎల్లగిరి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి లోడే రవి (రఘు)



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్10(ప్రభాత సూర్య):** జనగాం గ్రామ పంచాయతీస్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి లోడే రవి (రఘు) బుధవారం కార్యకర్తలతో కలిసి ఆరెగూడెం లో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులు తనపై ఉంటాయని రేపు జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నేను ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. జనగాం గ్రామపంచాయతీ ఓటరు మహాశయుల అందరికీ 17వ తారీకు జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో తనకు కేటాయించిన లేడీస్ పర్సు గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి వారిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున తనను గెలిపిస్తే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి కావాల్సిన నిధులు తీసుకొచ్చి అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన ఏకైక లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం వెంకయ్య, కుట్ల నరసింహ యాదవ్, షేక్ కైసర్,గడ్డం యాదగిరి,గడ్డం మల్లయ్య,తొలుపునూరి బిక్షపతి, బొల్లెపల్లి బిక్షపతి, పొలగోని వెంకటేశం,శ్రీశైలం,రామక్రిష్ణ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ గా గెలిపిస్తే సువర్ణాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

### బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి అమరబోయిన వీరబాబు

**ఖమ్మం ( సూర్య ప్రతినిధి ):** సర్పంచ్ గా అవకాశం ఇస్తే సువర్ణాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం సువర్ణాపురం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అమరబోయిన వీరబాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఆయన దూసుకుపోతున్నారు. తనకు కేటాయించిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో గ్రంథాలయము కమ్యూనిటీ హాల్ నిర్మిస్తానని రైతులకు ఉపయోగపడే రోడ్లన్నీ సిమెంటు తారు రోడ్లుగా మార్చేందుకు కృషి చేస్తానని గ్రామ ప్రజలకు మినరల్ వాటర్ అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓటర్లను ఆకట్టుకుంటున్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తోట ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ వార్డు మెంబర్ గా రాజపేట మైపాల్ ఏకాగ్రీవంగా ఎన్నిక

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 10:** నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామపంచాయతీ ఐదవ వార్డు మెంబర్ గా రాజపేట మహిపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం నాడు నర్సాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి చేతుల మీదుగా ఏకగ్రీవంగా ఎన్నికైన రాజపేట మహిపాల్ గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాజిపేట మైపాల్ మాట్లాడుతూ 5వ వార్డు మెంబర్ గా ఏకగ్రీవంగా తనను ఎన్నుకున్నందుకు అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఐదవ వార్డు మెంబర్గా ఎన్నుకున్నందుకు ఐదవ వార్డు ప్రజలకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఆవంచ గ్రామ ప్రజలకు సైతం కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మహిపాల్ తెలిపారు.



# పెబ్బేరు మోడల్ స్కూల్ లో ఘనంగా మానవ హక్కుల దినోత్సవం






**పెబ్బేరు డిసెంబర్ 10 ప్రభాత సూర్య:** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజిని పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మానవ హక్కుల గురించి ప్రాధాన్యతను వివరించారు. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను,బాల కార్మిక వ్యవస్థ ను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మెంబర్ శ్రీదేవి మాట్లాడుతూ కోర్టు నిర్మాణం ఉచిత న్యాయ సేవ తదితర విషయాలను వివరించారు. మోడల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ మాట్లాడుతూ మానవ హక్కులకు భంగం కలిగించరాదని వాటిని మనం కాపాడాలని దానికోసం అవసరమైతే న్యాయవ్యవస్థ సహాయం తీసుకోవాలని సూచించారు. మానవ హక్కుల ప్రస్తుత స్థితి అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో సీనియర్ విజేతలైన ఇందూ ప్రియ, సాయిహర్షిత హన్సిక మరియు జూనియర్ విభాగంలో విజేతలైన తేజశ్రీ నయనికల కు... "మానవ హక్కులు విద్యార్థి" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచనలో సీనియర్ విభాగంలో విజేతలైన కార్తీక్ హర్షిత భవ్యశ్రీ లకు జూనియర్ విభాగంలో విజేతలైన ప్రవీణ్ దినేష్,సంధ్యారెడ్డి లకు జిల్లా జడ్జి రజిని బహుమతులను అందించారు. మానవ హక్కుల ఉల్లంఘన మరియు ఫండమెంటల్ రైట్స్ అనే అంశాలపై స్కిట్లను ప్రదర్శించడం జరిగింది. న్యాయపరమైన జవాబు దారి తనం అనే అంశంపై గ్రూప్ డిస్కస్ జరిగింది. ఈ చర్చలో కీర్తన జ్యోతి చైతన్య తేజశ్రీ కిరణ్ దీప్తి పాల్గొనడం జరిగింది. వీరికి కూడా బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చిన్న గోపాల్ మోసిన్ చిన్నయ్య విజయలక్ష్మి మంగమ్మ పకీరయ్య రమేష్ నరసింహులు వేణు రవికుమార్ సుమిత్ర నాగమణివేణు రవికుమార్ హఫీజ్ అంజనీ దేవి హేమలత సాహిత్య స్వాతి అంజనీ దేవి ఉదయ వేణుగోపాలరావు లు పాల్గొన్నారు.



## సర్పంచ్ గా ఒక్క ఛాన్స్ ఇస్తే

### న్యూలక్ష్మీపురం గ్రామాన్ని తీర్చిదిద్దుతా

### -బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సలీమున్నిసా బేగం

**ఖమ్మం ( సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఉన్నత విద్యావంతురాలు షేక్ సలీమున్నిసా బేగం (భర్త ఖాసీం బాబు) బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు.విజయం కోసం గ్రామం లో విస్తృత ప్రచారం నిర్వహిస్తూన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా తనకు అవకాశం ఇస్తే న్యూ లక్ష్మీపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధి చేస్తానని కత్తెర గుర్తుపై ఓటు వేసే గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.

## సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కె రాజయ్య ఎన్నిక...

### వరుసగా ఐదవ సారి ఎన్నికైన రాజయ్య ...

### కార్మికుల సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తాం : కే రాజయ్య...



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 10 :** డిసెంబర్ 7, 8, 9 తేదీలలో మెదక్ పట్టణంలో జరిగిన సిఐటియు రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కె రాజయ్య ను ఎన్నుకోవడం జరిగింది. వరుసగా ఐదు మహాసభలోను రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎనిక కావడం జరిగింది.ఈ సందర్భంగా కే. రాజయ్య మాట్లాడుతూ రాబోయే కాలంలో కార్మికుల సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన అన్నారు, కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతానని ఆయన తెలిపారు. పాలకులు తెచ్చే కార్మిక వ్యతిరేక విధానాలపై, కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారికి అండగా ఉంటామని తెలియజేశారు.



## నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు

**గట్టుప్పల్, ప్రభాత సూర్య డిసెంబర్ 10 :** ఎలాంటి ఇబ్బందులకు తావు లేకుండా మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీ.ఆర్ సీ అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. పోలింగ్ శాతాన్ని ప్రతి రెండు గంటలకు ఒకసారి టీ -పోల్ లో ఎలాంటి తప్పులు లేకుండా అప్‌లోడ్ చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులతో ముందే సమన్వయం చేసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వసంతలక్ష్మి, తాసీల్దార్ రాములు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**ఆదిలాబాద్,ప్రభాత సూర్య :** ఆదిలాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. జైనథ్ మండలం తరోడ సమీపంలో బుధవారం తెల్లవారుజామున కారు బోల్తా పడింది. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా.. మరొకరికి గాయాలయ్యాయి. మృతులను ఆదిలాబాద్‌లోని జైజవాన్ నగర్, లక్ష్మీనగర్ వాసులుగా గుర్తించారు. మహారాష్ట్రకు మేస్త్రీ పనికి వెళ్లి తిరిగి కారులో వస్తుండగా ప్రమాదం జరిగింది. మృతదేహాలను జిల్లా కేంద్రంలోని రిమ్స్ మార్చురీకి తరలించారు.

## రోడ్ ఓవర్ బ్రిడ్జి మంజూరు చేయండి

### కేంద్రమంత్రిని కోరిన ఎమ్మెల్యే

కామారెడ్డి,**ప్రభాత సూర్య :** కామారెడ్డి జిల్లా కేంద్రంలో రవాణ్యా సౌకర్యం మెరుగు పడేందుకు సహకరించి నిధులు విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే వెంకట రమణరెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ఎమ్మెల్యే వెంకట రమణరెడ్డి దిల్లీలో కలిసి వినతి పత్రం అందజేశారు. కామారెడ్డిలో మూడు ఆర్‌ఓబీ (రోడ్ ఓవర్ బ్రిడ్జి), ఒక ఫుట్ ఓవర్ వంతెనలను ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని స్నేహపురి కాలనీ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు, వికాస్ నగర్ కాలనీ నుంచి ఇస్లాంపూర్ వరకు, పాత రాజంపేట రైల్వే గేట్ వద్ద ఉన్న ప్రియా టాకీస్ నుంచి ఇందిరా చౌక్ వరకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని కోరినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ వంతెనల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసేందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## చిన్న గుమ్మడం గ్రామంలో బైక్ దగ్ధం



**పెబ్బేరు డిసెంబర్ 10 ప్రభాత సూర్య :** పెబ్బేరు మండలం చిన్న గుమ్మడం గ్రామంలో కావలి మద్దిలేటి ద్విచక్ర వాహనం ను బుధవారం గుర్తు తెలియని దుండగులు దగ్ధం చేశారు .దుండగులు బాధితుడు కుటుంబ సభ్యులను ఇంట్లో నుండి బయటకు రాకుండా ఇంటి ప్రధాన ద్వారానికి గోల్యం వేసి బైక్ను దగ్ధం చేశారు . స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తామని హెడ్ కానిస్టేబుల్ నరసింహ తెలిపారు

## అల్లందేవిచెరువు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం

### ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

### సీపీఐ, సిపిఎం, పార్టీలు బలపరిచిన, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బాత్క కళ్యాణి శేఖర్




**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 10 ( ప్రభాత సూర్య ):-** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవి చెర్వు, నాగవారి గూడెం, గొల్లగూడెం గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని సిపిఐ సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బాత్క కళ్యాణి శేఖర్ పని చేస్తానని హామీ ఇచ్చారు. అల్లందేవిచెరువు గ్రామంలో, వివిధ వార్డులలో ఇంటింటి, ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఓటర్లతో మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం, ప్రతి ఇంటి అవసరం కోసం, ప్రతి కుటుంబ భవిష్యత్తు కోసం ముందుకు వచ్చానన్నారు. రాజకీయ స్వార్థం కోసం కాదని గ్రామ సేవ కోసం ఈ ఎన్నికల బరిలో దిగాననీ తెలిపారు. గత కొంత కాలంగా నేను గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నానని,, అందుకు ఆశీర్వదించి, తన గుర్తు ఉంగరం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సంక్షేమ పథకాల అమలును అందరికీ చేరే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలిపారు.

## అభివృద్ధే ధ్యేయంగా మీ ముందుకు వస్తున్న

### ఒక్కసారి ఆలోచించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

### సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 10( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామంలో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి బరిలో దిగి ప్రచార కార్యక్రమం ప్రాచీన శివాలయంలో వార్డు సభ్యుల అభ్యర్థులతో పూజా కార్యక్రమం నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాను. ఒక్కసారి ఆలోచించండి అవకాశం ఇవ్వండి నారాయణపురం ప్రజలారా గత ఐదు సంవత్సరాల నుండి అధికారంలో లేకున్నా, హెూదా లేకున్నా జనం కోసం జనం మధ్యలో ఉండి ప్రజాసేవ చేశాను. ఇప్పుడు అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తా. గ్రామానికి సేవ చేయాలని ఆశయంతో ఉన్న ఒక్కసారి మీరే ఆలోచించండి ఎవరు ఆశతో ఉన్నారో, ఎవరు ఆశయంతో ఉన్నారో మీరు ఆలోచించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మనవి చేస్తున్నాను.

## అమీర్‌పేట కోచింగ్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

**హైదరాబాద్,ప్రభాత సూర్య ):** అమీర్‌పేటలో బుధవారం అగ్నిప్రమాదం జరిగింది. మైత్రీవనంలోని శివమ్ టెక్నాలజీస్ కోచింగ్ సెంటర్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కోచింగ్ సెంటర్‌లోని బ్యాటరీలు పేలడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తుంది. ప్రమాద సమయంలో వెంటనే కోచింగ్ సెంటర్లలోని విద్యార్థులందరినీ బయటకు పంపించారు.




# సర్పంచ్ అనేది పదవి కాదు, గ్రామానికి సేవ చేసే ఒక బాధ్యత

## బిఆర్ఎస్, బిజెపి, పార్టీలు బలపరిచిన మల్లారెడ్డిగూడెం గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి అన్నం మల్లేష్

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 10( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని అన్నం మల్లేష్ హామీ ఇచ్చారు. ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి అన్నం మల్లేష్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఒకటో వార్డులో తిరుగుతూ పార్టీ శ్రేణులు తమ వార్డు సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కోసం, ప్రతి ఇంటి అవసరం కోసం, ప్రతి కుటుంబ భవిష్యత్తు కోసం ముందుకు వచ్చానన్నారు. రాజకీయ స్వార్థం కోసం కాదని గ్రామ సేవ కోసం ఈ ఎన్నికల బరిలో దిగాననీ తెలిపారు. గత కొంత కాలంగా గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నారని, అందుకు ఆశీర్వదించి, తన గుర్తు ఉంగరం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సంక్షేమ పథకాల అమలును అందరికీ చేరే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలిపారు.

# జనగాం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

## డీఎస్పీ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి లోడే రఘు గౌడ్





**సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 10( ప్రభాత సూర్య ):** జనగాం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని డీఎస్పీ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శ్రీ లోడే రఘు గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం జనగాం గ్రామపంచాయతీ పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలతో సర్పంచ్ అభ్యర్థి రఘు గౌడ్ మాట్లాడుతూ నన్ను సర్పంచ్ విజయం సాధిస్తే అభివృద్ధితోపాటు, మంచినీటి సౌకర్యం, సిసి రోడ్లు, మురుకునీటి కాలువలను నిర్మిస్తానని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, ప్రజలంతా నన్ను ఆశీర్వదించి లేడి పర్స్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు నేటికి వాయిదా

న్యూఢిల్లీ,డిసెంబర్10(ఆర్ఎన్ఎ): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ సుప్రీంకోర్టులో గురువారానికి వాయిదా పడింది. ఈ సందర్భంగా, కేసు దర్యాప్తునకు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాది ధర్మాసనానికి ఒక ముఖ్య విషయాన్ని తెలియజేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు దర్యాప్తు సంస్థతో ఏమాత్రం సహకరించడం లేదని, దర్యాప్తు సంస్థతో ఆయన ఆటలాడుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, కీలకమైన రుజువులను నిర్వీర్యం చేసే ప్రయత్నంలో భాగంగా ప్రభాకర్ రావు తన ఐక్లౌడ్‌లోని డేటాను డిలీట్ చేశారని కూడా న్యాయస్థానానికి వెల్లడించారు. అయితే, ప్రభాకర్ రావు తరఫు సీనియర్ న్యాయవాది ఆ రోజు అందుబాటులో లేకపోవడంతో, ధర్మాసనం ఈ కేసు తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. ఈ కీలక కేసులో విచారణ రేపు కూడా కొనసాగనుంది.

# స్కూల్ ఆటో బోల్తాపడి విద్యార్థి మృతి

కామారెడ్డి,డిసెంబర్10(ఆర్ఎన్ఎ): స్కూల్ పిల్లలను తీసుకెళ్తున్న ఆటో బోల్తాపడి పదవ తరగతి విద్యార్థి అక్కడికక్కడే మృతిచెందాడు. మరో 14 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలో ఈ ప్రమాదం జరిగింది. మండలంలోని సావర్గావ్ గ్రామం నుంచి ఖండే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను తీసుకెళ్తుండగా ఆటో బోల్తాపడింది. ప్రమాదంలో పదవ తరగతి విద్యార్థి ప్రణవ్ (15) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరో 14 మంది విద్యార్థులు గాయపడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన

# రాహుల్ గాంధీ జర్మనీ పర్యటన

## బిజెపి విమర్శలపై ప్రియాంక ఎద్దేవా

## మోడీ సగం పనిదినాలు విదేశాల్లోనే అంటూ విమర్శలు

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిసెంబర్ 15 నుంచి 20 వరకు జర్మనీలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగుతుండగా.. రాహుల్ విదేశీ పర్యటనపై బిజెపి నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. రాహుల్ ఈజ్ ఎల్ఓపి అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ పేరుతో కామెంట్లు చేస్తున్నారు. ఈ వ్యాఖ్యలపై ప్రియాంక గాంధీ స్పందించారు. దేశ ప్రధాని మోడీ సగం పనిదినాలు దేశం బయటే గడుపుతున్నారని బిజెపి నేతలకు కౌంటర్



ఇచ్చారు.డిసెంబర్ 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాహుల్ గాంధీ జర్మనీలో భారతీయులతో భేటీకానున్నారు. ఈ పర్యటనలో ఆయన జర్మనీ మంత్రుల్ని కూడా కలవనున్నారు. రాహుల్ ఈజ్ ఎల్‌వోపీ అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ అని బీజేపీ పేర్కొన్నది. విదేశీ నాయకుడు తన నచ్చిన అంశాన్ని చేస్తున్నారని, విదేశీ టూరుకు వెళ్తున్నారని, శీతాకాల పార్లమెంట్ సమావేశాలు డిసెంబర్ 19వ తేదీ వరకు ఉన్నాయని, కానీ రాహుల్ గాంధీ మాత్రం డిసెంబర్ 15 నుంచి 20 వరకు జర్మనీకి వెళ్తున్నట్లు బిజెపి ప్రతినిధి షెహజాద్ పూనావాలా తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల సమయంలోనూ రాహుల్ విదేశాల్లో ఉన్నారని, జంగిల్ సఫారీ చేసినట్లు ఆరోపించారు.ూహుల్ గాంధీ పర్యటనపై అనేక విమర్శలు వస్తున్న సమయంలో.. ప్రియాంకా గాంధీ స్పందించారు. దేశం బయటే తన సగం దినాలను ప్రధాని మోదీ గడిపేస్తున్నారని, మరి ప్రతిపక్ష నేతపై ఎందుకు ప్రశ్నలు వేస్తున్నారని ప్రియాంకా కౌంటర్ ఇచ్చారు. జర్మనీ టూరులో రాహుల్ గాంధీతో, కాంగ్రెస్ సీనియర్ నేత శ్యామ్ పిట్రోడా కూడా వెళు_న్నారని బల్వీందర్ సింగ్ తెలిపారు.

# ఎన్నికలకు ఆటంకం కల్పిస్తే కఠిన చర్యలు

## షాద్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ హెచ్చరిక

## ప్రశాంత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే ఉపేక్షించం

## డబ్బు–మద్యం పంపిణీ చేస్తే చర్యలు తప్పవు

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని, ఎలాంటి ఒత్తిళ్లు, బెదిరింపులు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఎన్నికల నియమాలని అనుసరిస్తూ తగిన జాగ్రత్తలు పాటించాలని షాద్ నగర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సిఐ విజయకుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల రోజున ఎలాంటి వర్గం లేదా వ్యక్తుల ఒత్తిడికి లొంగవద్దని సూచించారు. అమాయక ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు డబ్బు-మద్యం, పంపిణీలు, గుంపులుగా తిరుగుతూ ఉద్రిక్తతలు రేపే చర్యలు గమనించిన వెంటనే సంబంధితులపై కేసులు నమోదు చేస్తామని సీఐ విజయ్ కుమార్ స్పష్టం చేశారు. షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిలో 405 10 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, మొత్తం 500 మంది పోలీసు సిబ్బంది పహారా కాస్తారని తెలిపారు. అదేవిధంగా ఇద్దరు ఏసీపీలు, ఆరు మంది సీఐలు, 30 మంది ఎస్ఐలు తదితర సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉంటారని తెలిపారు. ఎన్నికల నియమాలు ఉల్లంఘించిన లేదా ఆటంకపరిచిన అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ విజయకుమార్ హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎవరిని ఉపేక్షించే పరిస్థితి ఉండదని హెచ్చరించారు..

# కేంద్ర సమచార , కేంద్ర విజిలెన్స్ కమిషన్ నియామకం

## ప్రభుత్వ ప్రతిపాదనలను విభేదించిన రాహుల్

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య :** కేంద్ర సమచార కమిషన్, కేంద్ర విజిలెన్స్ కమిషన్ వంటి పారదర్శక సంస్థలకు కీలక నియామకాలు ఖరారు చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని ప్యానల్ బుధవారంనాడు నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశం ముగిసింది. ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో పాటు లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కూడా పాల్గొన్నారు. సుమారు 88 నిమిషాల పాటు సమావేశం జరిగింది. రాహుల్ గాంధీ పీఎంఓ కార్యాలయానికి ఒంటిగంట సమయానికి చేరుకున్నారు. 1.07 నిమిషాలకు సమావేశం ప్రారంభమైంది. సమావేశానంతరం అత్యున్నత పదవులకు మోదీ ప్రతిపాదించిన పేర్లతో విభేదిస్తున్నట్టు రాహుల్ పేర్కొంటూ లిఖితపూర్వకంగా తన అసమ్మతి నోట్‌ను అందజేశారు. కాగా, ప్రస్తుతం సీఐసీలో ప్రధాన సమాచార కమిషనర్‌తో పాటు 8 కమిషనర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 30,838 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దీనికి ముందు సీఐసీగా ఉన్న హీరాలాల్ సామరియా 65 ఏళ్లు పూర్తికావడంతో గత సెప్టెంబర్ 13న పదవీ విరమణ చేశారు. 2023 నవంబర్ 6న ఆయన సీఐసీగా నియమితులయ్యారు. కాగా, మే 21న సీఐసీ పోస్టుకోసం అడ్వర్‌టైజ్‌మెంట్ ఇవ్వడంతో 83 అప్లికేషన్లు వచ్చినట్టు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెర్సనల్ అండ్ ట్రైనింగ్ అధికారులు తెలిపారు. సీఐసీలోని సమాచార కమిషనర్ ఖాళీలకు 161 అప్లికేషన్లు అందినట్టు ప్రభుత్వం తెలిపింది. నిబంధనల ప్రకారం, సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 12(3) కింద చీఫ్ ఇన్‌ఫర్మేషన్ కమిషనర్ నియామకాలకు పేర్లను ప్రధాని సారథ్యంలోని కమిటీ ఎంపిక చేసి తమ సిఫార్సులను రాష్ట్రపతికి పంపుతుంది. రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత నియామక ఉత్తర్వులు జారీ అవుతాయి.

# జగన్ పక్కా హిందూ వ్యతిరేకి

## తిరుమల ఘటనలే ఇందుకు తార్కాణం

## తితిదే బోర్డు సభ్యుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**అమరావతి,ప్రభాత సూర్య :** వైకాపా అధినేత జగన్ పక్కా హిందూ వ్యతిరేకి అని, తిరుమల ఘటనలే ఇందుకు తార్కాణమని, హిందువులపై జగన్‌కి ఎంత ద్వేషం ఉందో ఆయన తీరు చూస్తే అర్థమవుతుందని తితిదే బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ధ్వజమెత్తారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పరకామణి చోరీ కేసు విషయంలో భక్తుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామి వారి హుండీ డబ్బులు లెక్కించే క్రమంలో చోరీకి పాల్పడి .. కొన్ని వందల కోట్ల రూపాయలు సంపాదించారని, దానిని చిన్న దొంగతనంగా చూపించేందుకు జగన్ ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.వేల కోట్లు దొచుకున్న మీకు.. పరకామణి చోరీ కేసు చిన్నదిగా కనిపించడం సహజమే. జగన్, వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి.. నూటికి నూరు శాతం పరకామణి కేసులో భాగంగా ఉన్నారనేది వాస్తవం. ఒక్కసారి గతానికి వెళ్తే.. వీళ్లు కేసులను ఎలా తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేశారో అందరికీ తెలుస్తుంది. వైఎస్ వివేకా, పరిటాల రవి కేసుల్లో సాక్షులను హతమార్చారు.

# తొలివిడత పంచాయితీకి భారీ బందోబస్తు

## రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** తెలంగాణలో గురువారం జరిగే మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు జిల్లాల పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లుచేసిందన్నారు. మొత్తం 3,800కు పైగా పంచాయతీల్లో ఎన్నికలు జరగనుండగా.. 3వేల పంచాయతీల్లో పోలింగ్‌ను నేరుగా వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించనున్నట్టు చెప్పారు. బందోబస్తులో సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వ్, ఇతర స్పెషల్ పోలీస్ సిబ్బంది కూడా పాల్గొంటారని తెలిపారు.సాధారణ పోలింగ్ కేంద్రాలతో పాటు సమస్యాత్మక కేంద్రాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని, కౌంటింగ్ పూర్తయ్యే వరకు సిబ్బంది పూర్తి స్థాయి విధుల్లో ఉంటారన్నారు. ఇప్పటి వరకు రూ.8.20 కోట్ల విలువ చేసే మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువుల స్వాధీనం చేసుకున్నట్టు డీజీపీ తెలిపారు. 54 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఉన్న చెక్‌పోస్టులు 24 గంటలూ పనిచేస్తున్నాయన్నారు. ప్రజలంతా తనిఖీలకు సహకరించి.. ప్రశాంతంగా ఓటింగ్‌లో పాల్గొనాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు.

# తుంగతుర్తిలో కాంగ్రెస్ హత్యా రాజకీయాలను సహించేది లేదు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్:ప్రభాత సూర్య :** సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న హత్యా రాజకీయాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నూతనకల్ మండలం లింగంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో బీఆర్ఎస్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య ప్రాణాలు కోల్పోవడం పట్ల కేటీఆర్ అయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు."ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను ఎదుర్కోలేక, భౌతిక దాడులకు దిగడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం. అధికార మదంతో కాంగ్రెస్ గూండాలు సాగిస్తున్న అరాచకాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించదు," అని కేటీఆర్ హెచ్చరించారుగత రాత్రి లింగంపల్లి గ్రామంలో సుమారు 70 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కర్రలు, రాళ్లతో బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఉప్పుల మల్లయ్య మృతి చెందగా, బీఆర్ఎస్మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ తో పాటు మరో 15 మంది కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి.కార్యకర్తలకు కేటీఆర్ భరోసాఈ ఘటన తెలిసిన వెంటనే కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, స్థానిక మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ లతో ఫోన్లో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు."పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. ఎవరూ అధైర్య పడవద్దు. మరణించిన కార్యకర్త కుటుంబానికి మరియు గాయపడిన వారికి పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుంది,"అని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

**ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో వీసాల జారీ గుదిబండగా మారింది. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటుంటే వారి కలలకు అమెరికా అడ్డుకట్ట వేస్తోంది. అర్థంలేని ఆంక్షలతో భారతీయ విద్యార్థులపై కొరడా ఘులిపిస్తుంది.**

ప్రపంచ దేశాలకు పెద్దన్న అయిన అమెరికాకు వెళ్లేందుకు చాలా మంది ఏటా ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. చదువు, ఉద్యోగం, వ్యాపారం, స్థిర నివాసం కోసం అమెరికా వెళ్తూ ఉంటారు. కానీ ఇప్పుడు అమెరికా అంటేనే స్టూడెంట్స్, పేరెంట్స్ తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ట్రంప్ ఎప్పుడు ఏం బాంబ్ పేలుస్తారో.. ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. దాని వల్ల తమకేం ఇబ్బందులు వస్తాయో అని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఈ ఏడాదిలో అమెరికా ఇచ్చే స్టూడెంట్ వీసాలకు అప్లై చేసుకునే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పడిపోయింది. ఎంతలా అంటే కొవిడ్ సమయంలో కూడా ఇంతకు పడిపోవడం జరగలేదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటారు. అందుకోసం చాలా కష్టపడి చదివి.. అర్హత పరీక్షలు రాస్తారు. ఈసారి కాకపోతే వచ్చేసారి అంటూ ఏళ్ల తరబడి అమెరికా యూనివర్సిటీల్లో అడ్మిషన్ కోసం ఎదురు చూస్తూనే ఉంటారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అమెరికాలో చదివించాలనే బలమైన పట్టుదలతో ఉంటారు. కానీ.. ప్రస్తుతం ఆ కలలు మొత్తం కల్లలు అవుతున్నాయి. రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు, విధిస్తున్న ఆంక్షలు, ప్రస్తుతం అక్కడి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని.. అమెరికాలో చదవాలని భావించే భారత విద్యార్థులు.. వెనకడుగు వేస్తున్నారు. గతంలో కరోనా మహమ్మారి విస్తరించిన సమయంలో కంటే తక్కువగా.. ఈసారి స్టూడెంట్ వీసాలకు దరఖాస్తులు వచ్చినట్లు అమెరికా దౌత్య అధికారులు

## గుదిబండగా మారిన వీసాల జారీ




చెబుతున్నారు. అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించాలనే ఇండియన్ స్టూడెంట్స్ కలలు ఈ ఏడాది ఆరంభంలోనే సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. సాధారణంగా అమెరికా స్టూడెంట్ వీసాల సీజన్‌కు.. ప్రతీ ఏడాది మార్చి నుంచి జూలై నెలలు చాలా కీలకంగా ఉంటుంది. ఆగస్టు/సెప్టెంబర్‌లో ప్రారంభమయ్యే ఫాల్ సెమిస్టర్‌కు సిద్ధమయ్యే విద్యార్థులు.. మార్చి నుంచి జూలై మధ్య వీసాల కోసం భారీగా దరఖాస్తు చేసుకుంటారు. అయితే తాజా గణాంకాలు భారతీయ విద్యార్థులకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. అమెరికా విదేశాంగ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి నుంచి మే మధ్య కాలంలో జారీ అయిన ఎఫ్–1 (అకాడమిక్) (ఎఫ్–1) వీసాల సంఖ్య గణనీయంగా పడిపోయింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 27 శాతం తగ్గుదల నమోదైంది. ఈ ఏడాది కేవలం 9,906 ఎఫ్–1 వీసాలు మాత్రమే భారతీయ విద్యార్థులకు జారీ అయ్యాయి. అంతకుముందు 2023లో ఇదే కాలంలో 14,987 వీసాలు జారీ కాగా.. 2024లో 13,478 వీసాలు భారతీయ విద్యార్థులు పొందారు. మరీ ముఖ్యంగా.. కొవిడ్–19 మహమ్మారి తర్వాత అంతర్జాతీయ ప్రయాణాలు తిరిగి ప్రారంభమైన 2022 మార్చి నెల నుంచి మే నాటి 10,894 వీసాలతో పోలిస్తే.. ఈ ఏడాది మరింత తగ్గడం గమనార్హం. అమెరికా స్టూడెంట్ వీసాలు తగ్గడంలో కొన్ని కీలక కారణాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ విద్యార్థులపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం ఇందుకు ప్రధాన కారణం అని తెలుస్తోంది. మరోవైపు.. ఇజ్రాయెల్ గాజా యుద్ధంలో భాగంగా పాలస్తీనా మద్దతు ఆందోళనల్లో పాల్గొన్న పలువురు విద్యార్థుల (కొందరు భారతీయ విద్యార్థులు) వీసాలను రద్దు చేయడం.. అలాగే మే 27వ తేదీ నుంచి జూన్ 18వ తేదీ వరకు కొత్త వీసా దరఖాస్తులను 2 వారాల పాటు నిలిపివేసి.. దరఖాస్తుదారుల సోషల్ మీడియా కార్యకలాపాలపై నిఘా (సోషల్ మీడియా వెట్టింగ్) పెట్టడం వంటి ఆంక్షలతో విదేశీ విద్యార్థులు.. అమెరికాలో చదువుకోవాలంటేనే ఆలోచించే పరిస్థితి నెలకొంది. ఈ వీసా అప్లికేషన్లు 2 వారాలు ఆపడం వల్ల కూడా వీసా దరఖాస్తులు తగ్గడానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికన్ యూనివర్సిటీలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల్లో కోతలు విధించడం, అంతర్జాతీయ విద్యార్థుల నమోదుపై పెరుగుతున్న నిఘా వంటి సవాళ్లు కొత్తగా వచ్చి పడ్డాయి. పొలిటికో నివేదిక ప్రకారం.. మే నెలలో ట్రంప్ ప్రభుత్వం అమెరికా రాయబార కార్యాలయాలను, కాన్సులర్ విభాగాలను విద్యార్థి వీసా దరఖాస్తుదారులకు కొత్త ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను నిలిపివేయాలని ఆదేశించి.. వారి సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేయాలని ఆదేశించింది. జూన్ నాటికి.. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ఎఫ్, ఎమ్, జే కేటగిరీ వీసా దరఖాస్తుదారులకు స్క్రీనింగ్ ప్రక్రియను సులభతరం చేయడానికి వారి సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్‌గా ఉంచాలని సూచించింది. ఈ ఏడాది మొదట్లో వీసా దరఖాస్తులు నెమ్మదించినప్పటికీ.. గత కొన్నేళ్లుగా అమెరికాలో చదువుకునేందుకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పెరగడం గమనార్హం. ఓపెన్ డోర్స్ 2024 డేటా ప్రకారం.. 2023–24 అకడమిక్ ఇయర్‌లో చైనా విద్యార్థులను అధిగమించి.. అమెరికాలోనే అతిపెద్ద అంతర్జాతీయ విద్యార్థులుగా భారతీయ విద్యార్థులు నిలిచారు. అంతకుముందు అమెరికాలో చదువుకునే విదేశీ విద్యార్థుల్లో చైనీయులు అగ్రస్థానంలో ఉండగా.. వారిని భారతీయులు అధిగమించారు. ఇది అమెరికా విద్య పట్ల భారతీయ విద్యార్థులకు ఉన్న ఆసక్తిని, పోటీని తెలియజేసింది. అయితే.. 2024లో మొత్తం విద్యార్థి వీసా జారీల్లో తగ్గుదల కనిపించింది. ఆ తర్వాత ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో ఆ సంఖ్య మరింత తగ్గింది. కొవిడ్ మహమ్మారి తర్వాత.. 2024లో భారతీయ పౌరులకు అమెరికా విద్యార్థి వీసాలు భారీగా తగ్గించినట్లు తెలుస్తోంది. జనవరి నుంచి సెప్టెంబర్ 2024 వరకు.. భారతీయ విద్యార్థులకు కేవలం ఎఫ్–1 వీసాలు 64,008 మాత్రమే జారీ అయ్యాయని తెలుస్తోంది. ఇదే 2023లో 1.03 లక్షలు.. 2022లో 93,181 నుంచి గణనీయమైన తగ్గుదల కనిపించింది.

# రాహుల్ కన్నా ప్రియాంక బెటర్!

**లోక్‌సభలో రెండు రోజుల పాటు రెండు అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు.**

**వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి.**

వేయించివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. సుప్రీం కూడా ఇదే కోరింది. కానీ రాహుల్ అది చేయలేదు. తాజాగా పార్లమెంటులోమంగళవారం సర్ ప్రక్రియపై రాహుల్ మాటలు పేలవంగా ఉన్నాయి. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం లేదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధంగానూ లేదు. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఓటుచోరీ అనేది అతిపెద్ద దేశద్రోహమని, ఎన్నికల సంఘంతో కలిసి భాజపా దానికి పాల్పడుతోందని రాహుల్‌గాంధీ మరోసారి ఆరోపించారు. ఎన్నికల సంస్కరణలపై మంగళవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చలో ఆయన తన పాత మాటలనే రికార్డుగా వినిపించారు. దేశ మూలాలనే దెబ్బతీసేలా ఓటుచోరీ జరుగుతోందని, సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. దీనికి ఓట్ చోరీ కారణమని అనుకోవాలా అన్నది రాహుల్ చెప్పాలి. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. నిజానికి బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును పరిశీలిస్తే విపక్షం పట్ల ప్రజల విముఖత ప్రతిబింబించింది. లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించి నా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్

నెహ్రూ ద్రోహం గురించి మోడీ మాట్లాడిన సందర్భంలో ఆమె గట్టిగానే ఎదుర్కొన్నారు. ఇవాళ జరుగుతున్న అభివృద్ధికి అంతా నెహ్రూ వేసిన పునాది అని గట్టిగా చెప్పగలిగారు. అలాగే వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ కలుగుతున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగల రని భావించవచ్చు. ఎందుకంటే రాహుల్ కేవలం ఓట్ చోరీ అని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. బీహార్‌లో ఇదే నినాదంతో పోయి బొక్కబోర్లా పడ్డారు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పుపట్టడమే పెద్ద తప్పు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించడ లేదు. ఓట్ల తొలగింపు ద్వారా అర్హులైన ఓటర్లను గుర్తించ కేసు



ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజలల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. ఎన్నికలకు నెల ముందు మెషీన్ రీడబుల్ నమూనాలో అన్ని పార్టీలకూ ఓటర్ల జాబితాలు ఇవ్వండని అడగడంలో తప్పు లేదు. కానీ నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని

పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పుడు బెంగాల్ సహా అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ మొదలయ్యింది. బెంగాల్లో మమతా బెనర్జీ కూడా మొత్తం పక్రియనే వ్యతిరేకిస్తోంది. ఇది ఎంతవరకు సబబో ఆలోచించాలి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది వపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు.

# వెండి బంగారమవుతోంది

## బంగారంతో పోటీ పడుతున్న ధరలు

## సామాన్యులకు చుక్కలు చూపుతున్న రేట్లు

నిన్నమొన్నటి వరకు పసిడి గురించి బెంగెట్టుకున్న వారంతా ఇపపుడు వెండిపైనా బెంగపడుతున్నారు. బంగారం లాగే వెండి కూడా బంగారమయ్యింది. వెండి ధరల గురించి చర్చించుకుంటున్నారు. బంగారంతో పాటు ఇన్నాళ్లు పెరిగిన వెండి.. ఇప్పుడు పసిడిని దాటేసి పరుగులు పెడుతోంది. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో మునుపెన్నడూ లేని విధంగా ఔన్సు 60 డాలర్లు దాటేసింది. దీన్ని అనుసరించి దేశీయంగానూ వెండి ధర భారీగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం రూ. 1.92 లక్షలు పలుకుతోంది. సరిగ్గా ఏడాదిక్రితం తొలిసారి రూ.లక్ష మార్కును దాటిన వెండి.. ఇప్పుడు రూ. 2 లక్షల మార్కు దిశగా దూసుకెళుతోంది. అంతర్జాతీయ విపణిలో గత కొన్ని రోజులుగా 50 డాలర్లు పైన ట్రేడయిన వెండి ఒక్కసారిగా దాదాపు 5 శాతం మేర పెరిగింది. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు, సరఫరాలో అంతరాలు దీనికి కారణమని అనలిస్టులు పేర్కొంటు న్నారు. ఫెడ్ వడ్డీ రేట్లను పావు శాతం మేర తగ్గిస్తుందన్న అంచనాలు ఈసారి బలంగా ఉన్నాయి. రేట్ల కోత చేపట్టినప్పుడు సాధారణంగా బంగారం, వెండి వంటి లోహాలకు డిమాండ్ పెరుగుతుంది. వడ్డీ రేట్ల కోత ప్రకటించాక వీటి రేట్లు మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం ఇంట్లో వస్తువులు, ఆభరణాలకు మాత్రమే వెండిని వినియోగించేవారు. కానీ, పారిశ్రామికంగానూ వెండి అవసరం పెరుగుతుండడంతో దీనికి డిమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్, ఈవీ కాంపోనెంట్స్‌లో దీని వినియోగం పెరిగింది. అవసరాలకు అనుగుణంగా వెండి ఉత్పత్తి పెరగకపోవడంతో ఈ లోహానికి డిమాండ్ ఏర్పడింది. ఈ క్రమంలోనే గతంలో బంగారం ధర 59 శాతం మేర పెరగ్గా.. వెండి ధర ఏకంగా 107 శాతం మేర పైకెగిసింది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి కిలో వెండి రూ. 1.92 లక్షల వద్ద ఉంది. 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ. 1.32 లక్షలు పలుకుతుండగా.. ఆర్నమెంట్‌కు వినియోగించే 22



క్యారెట్ల పసిడి ధర రూ. 1.20 లక్షల వద్ద ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,207 డాలర్ల వద్ద ట్రేడవుతోండగా.. వెండి ఔన్సు 61.49 డాలర్లు వద్ద కొనసాగుతోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో వెండి, బంగారానికి డిమాండ్ కొనసాగుతోంది. వెండి రికార్డు గరిష్టాలకు చేరుకుంది. బుధవారం వెండి కిలోకు ఏకంగా 9000 రూపాయలు పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ఏకంగా రూ. 2, 07, 000కు చేరుకుంది. అనుకున్నట్టుగానే రెండు లక్షలు దాటేసింది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1, 30, 310కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 19, 450కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 30, 460కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 19, 600కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 30, 310కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 19, 450కి చేరింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.



# గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ దోపిడీ ప్లాన్


**రైజింగ్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్న హరీష్**

కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. ఇది గ్లోబల్ సమ్మిట్ కాదని.. భూములు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ సమ్మిట్ అంటూ వ్యాఖ్యలు చేశారు. అందాల పోటీల్లాగే, ఏఐ సమ్మిట్ లాగే.. గ్లోబల్ సమ్మిట్ కూడా అట్టర్ ఫ్లాప్ షో అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. పెట్టుబడుల కట్టు కథలు చెప్పి, కోట్లు ఖర్చు చేసి గ్లోబల్ సమ్మిట్‌ను అట్టర్ ఫ్లాప్ చేశారంటూ ఫైర్ అయ్యారు. గ్లోబల్ సమ్మిట్ పేరిట రియల్ ఎస్టేట్ స్కాంకు తెరతీశారంటూ మాజీ మంత్రి సంచలన ట్వీట్ చేశారు. 'విజన్ డాక్యుమెంట్‌లో విజన్ లేదు, దాన్ని చేరుకునే మిషన్ లేదు, విజన్ డాక్యుమెంట్ కాదు.. 'విజన్ లెస్' డాక్యుమెంట్. క్యూర్, ప్యూర్, రేర్ అంటూ అంటున్న రేవంత్ రెడ్డి.. తెలంగాణను కొల్లగొడుతున్న చోర్. గ్లోబల్ సమ్మిట్‌లో ఎంవోయూల వెనుక చీకటి ఒప్పందాలు, అంకెల గారడీ తప్ప ప్రజలకు పనికొచ్చే పనులు ఏవీ లేవు. రెండేళ్లుగా కోట్లు ఖర్చు చేసి తిరిగిన దేశాలు, నిర్వహించిన సమ్మిట్స్ ద్వారా మొత్తం ఎన్ని కోట్ల పెట్టుబడులు వచ్చాయి? అందులో ఎన్ని కంపెనీలు గ్రౌండ్ అయ్యాయి? ఎంత మంది తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయి.. దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి గురించి గ్లోబల్ సమ్మిట్ వేదికగా టోనీ ÷–లబెయిర్, సుబ్బారావు ఇచ్చిన కితాబు రేవంత్ రెడ్డికి చెంపపెట్టు. రేవంత్ రెడ్డి నిర్వహించింది గ్లోబల్ సమ్మిట్ లాగా లేదు, భూములు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ సమ్మిట్' అంటూ హరీష్ రావు ఎక్స్‌లో ట్వీట్ చేశారు.



## టాలీవుడ్‌పై ఆశలు పెట్టుకున్న అవికాగోర్

చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్‌గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్ లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పుడు తెలుగులో మరోసారి అదృష్టం పరీక్షించుకుంది. అది సాయి కుమార్ హీరోగా షణ్ముఖ అనే సినిమాలో నటించింది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఆశించిన స్థాయిలో ఈ సినిమాలో ఆకట్టుకోలేకపోయింది. మరి ఈ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.



## రూరల్ మాస్ జనార్దన్

'రౌడీ జనార్దన్' సినిమా కోసం విజయ్ దేవరకొండ అభిమానులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దిల్ రాజు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి రవికిరణ్ కోలా దర్శకుడు. సీనియర్ హీరో డా.రాజశేఖర్ ఇందులో కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే కొంతభాగం పూర్తయింది. దర్శకుడు రవికిరణ్ ట్కక్లైమాక్స్ షూట్ కోసం సన్నాహాలు చేస్తున్నారు. ఈ వారంలోనే షూట్ మొదలయ్యే అవకాశం ఉంది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ మాస్ ఎంటర్‌టైనర్‌లో విజయ్ దేవరకొండ పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని, యూత్ ఆయన్ను ఎలా చూడాలనుకుంటున్నారో ఇందులో ఆయన అలా కనిపిస్తారని మేకర్స్ చెబుతున్నారు. డా.రాజశేఖర్ పాత్ర కూడా ఇందులో కొత్తగా ఉంటుందట. ఇప్పటికే ఆయన లుక్ టెస్ట్‌ని కూడా పూర్తి చేశారట. కీర్తి సురేశ్ ఇందులో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.

## బాలీవుడ్‌కి మీనాక్షి?

'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఈ ఏడాది ప్రారంభంలో మంచి హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది అందాల తార మీనాక్షి చౌదరి వరుస సినిమాలతో తెలుగు ప్రేక్షకులను మురిపిస్తోన్న ఈ భామ.. ఇప్పుడు బాలీవుడ్‌లో తన నటనను నిరూపించుకోవడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. 'స్త్రీ', 'మిమీ' లాంటి హిట్ చిత్రాలను నిర్మించిన దినేశ్ విజన్ రూపొందిస్తున్న ఓ ప్రాజెక్టులో మీనాక్షి ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. "దక్షిణాదిలో జోరు చూపిస్తున్న మీనాక్షి కోసం నిర్మాణ సంస్థ మడాక్ ఫిల్మ్స్ ప్రత్యేకంగా కథను సిద్ధం చేస్తుంది. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దుతున్న ఈ సినిమాలో ఆమె పాత్ర శక్తిమంతంగా ఉండనుంది. మీనాక్షి స్క్రీన్ ప్రెజెన్స్, నటనా సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకొని చిత్రబృందం తనకు సరిగ్గా సరిపోయే హీరోను వెతికే పనిలో పడింది. మరికొన్ని రోజుల్లో ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించనున్నార"ని మీనాక్షి సన్నిహిత వర్గాలు తెలిపాయి.





## యాక్టర్‌తో కాదు, క్రికెటర్‌తో డేటింగ్.. మృణాల్ రిలేషన్ షిప్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, అందాల హీరోయిన్ మృణాల్ ఠాకూర్ డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని నెలలుగా రూమర్స్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే.. ఈ ఇద్దరూ మూవీ ఈవెంట్స్, ప్రైవేట్ పార్టీల్లో తరచూ కలిసి కనిపించడం, ఫోటోలు వైరల్ కావడం ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చాయి. గతంలోనే మృణాల్ దీనిపై స్పందించినప్పటికీ తాజా పరిణామాలు మళ్లీ చర్చకు తావిచ్చాయి. మృణాల్ ఠాకూర్ తన తాజా హిందీ చిత్రం 'దో దివానే షెహర్ మే' టీజర్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఈ పోస్టుకు ధనుష్ "టీజర్ చాలా బాగుంది" అని కామెంట్ చేశాడు.దానికి మృణాల్ లవ్ సింబల్ తో రిప్లై ఇవ్వడం ఇంటర్నెట్‌లో సంచలనంగా మారింది. ఈ ఇద్దరి కామెంట్ల స్క్రీన్‌షాట్లు సోషల్ మీడియాలో వైరల్ కాగా, ఈ ఇద్దరు లవ్‌లో ఉన్నారని తెగ ప్రచారం చేశారు. అయితే అభిమానుల్లో మరొక వర్గం మాత్రం ఇది కేవలం ఫ్రెండ్లీ రిప్లై మాత్రమే. గతంలోనే మృణాల్ రూమర్స్‌ను ఖండించింది అంటూ చెప్పుకొచ్చారు. అయితే తాజా సమాచారం ప్రకారం మృణాల్ నటుడితో కాదు క్రికెటర్‌తో డేటింగ్‌లో ఉందంటూ కొత్త ప్రచారం మొదలైంది. టీమ్‌ఇండియా వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్, మృణాల్ ఠాకూర్ రహస్యంగా డేటింగ్ చేస్తున్నారని సోషల్ మీడియాలో విపరీతమైన వార్తలు వస్తుండగా, ఇందులో నిజమెంత ఉందనే దానిపై క్లారిటీ కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ఇద్దరి మధ్య ప్రేమ ఇటీవలే చిగురించిందని కొన్ని జాతీయ మీడియా సంస్థలు వెల్లడించాయి. అయితే ఈ ప్రేమ వ్యవహారాన్న గోప్యంగా ఉంచుకోవాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో గాయపడిన శ్రేయస్ అయ్యర్ రెస్ట్‌లో ఉన్నాడు.



## ఆయన ప్రేరణతోనే ఫైట్లు కూడా చేశా..

'ఈ సినిమాలో నా పాత్ర పేరు జనని. చాలామంచి అమ్మాయి. కేరింగ్ కూడా. తనకు 'అఖండ' బ్లెస్సింగ్స్ ఉంటాయి. తన లైఫ్ ఎప్పుడు డేంజర్‌లో పడినా తన కోసం అఖండ వస్తారు. 'భజరంగి భాయ్‌జాన్' తర్వాత చాలా అవకాశాలొచ్చాయి. అయితే.. నేను మంచి పాత్రకోసం ఇన్నాళ్లూ ఆగాను. అలాంటి సమయంలో 'అఖండ 2' ఆఫర్ తలుపు తట్టింది. బాలకృష్ణ లాంటి లెజెండ్‌తో కలిసి పనిచేయడం గొప్ప అనుభవం. ఇలాంటి అవకాశం కోసమే ఇన్నాళ్లూ ఎదురు చూశాను.' అని హర్షాలి హల్హోత్రా అన్నారు. బాలకృష్ణ 'అఖండ : తాండవం' చిత్రంలో ఆమె కీలక పాత్ర పోషించారు. బోయపాటి శ్రీను దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 5న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆదివారం హర్షాలి విలేకరులతో మాట్లాడింది. 'బాలకృష్ణతో యాక్టింగ్ అనగానే కాస్త భయమేసింది. కానీ ఆయనే ఆ భయాన్ని పోగొట్టారు. నన్ను ఓ ఫ్యామిలీ మెంబర్‌లా చాలా కేరింగ్‌గా చూసుకున్నారు. బాలయ్యసార్ వెరీ ఎనర్జిటిక్. మైనస్ డిగ్రీల చలిని కూడా ఆయన లెక్క చేయలేదు. ఆయన ప్రేరణతోనే ఇందులో నేను కూడా ఫైట్లు చేశాను.' అని గుర్తు చేసుకున్నది హర్షాలి మల్హోత్రా. బోయపాటి శ్రీను ప్రోత్సాహం వల్లే ఈ సినిమాలో ఇంతబాగా చేయగలిగాననీ, ఆయన ప్రోత్సాహం తనలో మరింత ఎనర్జీనీ నింపిందని, జనని పాత్రకు బోయపాటి తననెంచుకోవడం తన అదృష్టమని హర్షాలి ఆనందం వెలిబుచ్చింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.